వాయిస్ ఆఫ్ వందే భారత్
Voice of Vande Bharath
VOICE OF
VANDE BHARATH
గురువారం, జులై 23, 2026



# నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

- **డీఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్**
- **పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ**

**హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్, :** ఎమ్.ఎస్.పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నిజిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా ఆయన ఆస్పత్రిలోని సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను, రోగులకు అందుతున్న వైద్య సేవలను లోతుగా పరిశీలించారు. అలాగే ఔషధాల లభ్యత, లాబొరేటరీ నిర్వహణ, వివిధ రికార్డులు మరియు ఆస్పత్రి ఆవరణలోని పరిశుభ్రత పరిస్థితులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడూ నాణ్యమైన వైద్యసేవలు అందించడమే లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ ఆరోగ్య పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి చేరేలా సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. జూలై నెలను డెంగ్యూ నివారణ మాసంగా పాటిస్తున్నందున, మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులు వ్యాపించకుండా ఇంటింటి ఆరోగ్య సర్వేలను సమర్థవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు గర్భిణీల సంరక్షణ, పిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారితో పాటు ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



# సీకేఎం ఆసుపత్రిలో బాలింతలకు పండ్ల పంపిణీ



## ◆ ఘనంగా టీజేఏ ఆవిర్భావ దినోత్సవం

**వరంగల్, వాయిస్ ఆఫ్ వందే భారత్ :** తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని టీజేఏ వరంగల్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో స్థానిక సీకేఎం ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీజేఏ వ్యవస్థాపకులు ఉప్పల లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు రమణారావు ఆదేశాల మేరకు ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా టీజేఏ అధ్యక్షులు బొల్లెపల్లి రాజు మాట్లాడుతూ “జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల సాధనకు, వారి సంక్షేమం మరియు అభివృద్ధి కోసం ఉప్పల లక్ష్మణ్, రమణారావు గార్లు నిరంతరం శ్రమిస్తున్నారు. క్షేత్రస్థాయిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి టీజేఏ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. జర్నలిస్టుల హక్కుల పోరాటంతో పాటు సామాజిక బాధ్యతగా ఆసుపత్రిలో రోగులకు, బాలింతలకు పండ్లు పంపిణీ చేయడం అభినందనీయమని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ వరంగల్ జిల్లా ప్రతినిధులు, జర్నలిస్టులు గణిపాక అనిల్, చిన్న పత్రికల జిల్లా అధ్యక్షులు అక్రమ్, శ్రీనివాస్, భాస్కర్, విజయ్ కుమార్, మహేష్‌తో పాటు పలువురు విలేకరులు పాల్గొన్నారు.